పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

మల్కాజిగిరి, ఆక్టోబర్ 15: పేదల ఆరోగ్యానికి బీఆర్ఎస్ భరోసా నిస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ వారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బా గ్‌కు చెందిన ఎం శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యాక్రమంలో విజయ్‌కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, సుకేష్, శ్రీధర్ తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

ఉప్పల్, అక్టోబర్ 15: డివిజ న్‌ను అభివృద్ధి, సంక్షేమంలో అగ్ర గామిగా నిలుపుతామని జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్ లోని శ్రీనగర్‌కాలనీలో రూ.23 లక్ష లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పను లను మంగళవారం కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, ఏఈ రాజ్‌కు మార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ కేదార్, టీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, కాలనీ అధ్యక్షులు కొండయ్య, మల్లేష్, సాయి, ఐలయ్య, సుదర్శ న్‌రెడ్డి, సాజిద్‌బాయ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనాభా ప్రాతిపదికన వాటా కేటాయించాలి

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 15(నమస్తే తెలంగాణ): చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వాటా కేటాయించా లని బీసీ కమీషన్ మాజీ సభ్యుడు సీహెచ్.ఉపేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ రచించిన మా వాటా మకే అనే పుస్తకాన్ని జిల్లా కోర్టుల అవరణలో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో అధికారంలోకి వస్తే కులగణన జరిపి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారని.. ఇచ్చిన మాట ప్రకారం కులగణన జరిపి రిజర్వే షన్లు పెంచాలని కోరారు. ఈ కులగణన అంశంపై జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై ఉందని మాజీ జనరల్ సెక్రటరీ పొన్నం దేవరాజ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్య క్షుడు మట్టపల్లి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు కె.సదానందం, కృష్ణ, ఆంజనేయులు గౌడ్, నర్సింగరావు, శివకు మార్, పాండు, కిషన్‌తో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.


మా వాటా మాకే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర, న్యాయవాదులు

ఆస్తిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

కాప్రా, అక్టోబర్ 15: ఆస్తిపన్ను వసూలును వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీకమిషనర్ జగన్ సర్కి ల్ రెవెన్యూవిభాగం ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలోని డీసీ చాంబర్‌లో రెవెన్యూవిభాగానికి చెందిన అసిస్టెంట్ మున్సిపల్ కమిష నర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లతో ఆయన సమావేశమై సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో ఇప్పటివరకు జరిగిన ఆస్తి పన్ను వసూలుపై డీసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కాప్రా సర్కిల్‌లో 2025 మార్చి 31 లోపు ఆస్తిపన్ను లక్ష్యం రూ.72.43 కోట్లు వసూలయ్యేలా ఆయా డివిజన్ల పరిధి లోని బిల్‌కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పన్ను వసూళ్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను బకాయిదా రుల నుంచి పన్ను వసూ లును ముమ్మ రం చేయా లని అన్నారు. కాప్రాసర్కి ల్‌లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ.43. 54కోట్ల ఆస్తిపన్ను వసూలు అయిందని, ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోపు ఇంకా రూ.28.88కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయా ల్సి ఉందని సర్కిల్ రెవెన్యూవర్గాలు తెలి పాయి. ఈ సమావేశంలో ఏఎంసీలు, వార్డు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాప్రాసర్కిల్‌లో ఆస్తిపన్ను వసూలుపై రెవెన్యూవిభాగం అధికారులు, సిబ్బందితో డీసీ జగన్ సమీక్షా సమావేశం

మూసీలో వ్యక్తి మృతదేహం లభ్యం

మెహిదీపట్నం, అక్టోబర్ 15 : గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన ఘటన లంగర్‌హౌస్ పరిధిలో మంగళవారం ఉదయం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లంగర్‌హౌస్ సంగం సమీపంలోని మూసీ నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. వివరాలకు పోన్ 8712660425 నంబ ర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

హబీబ్‌నగర్‌లో వ్యక్తి అదృశ్యం

ఎం.విజయ్ రామ్

మెహిదీపట్నం, అక్టోబర్ 15 : దసరా రోజున ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవా రం వెలుగుచూసింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్ర కారం.. సీతా రాంబాగ్ కట్టా డి క్లాస్‌లో నివసించే విజ య్‌రామ్ నీలోఫర్ ఆస్పత్రిలో అసి స్టెంట్ ధోబీగా పనిచేస్తుండేవాడు. ఈ నెల 12 వ తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. దీంతో కుటుం బ సభ్యులు హబీబ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఇంకుడు గుంతలపై అవగాహన కల్పిస్తున్న జలమండలి అధికారులు

ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి

ఆర్కేపురం, అక్టోబర్ 15: జల సంరక్షణ కార్యక్రమంలో భాగంగా జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్ హుడా కాలనీలో ఇంకుడు గుంత లపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ హాజరై మాట్లాడారు. భూగర్భ జలాలు నానాటికి అడుగంటి పోతున్నాయని, ఈ పరిస్థితి ఇలాగే కొనసా గితే భవిష్యత్తు తరాల అవసరాలకు నీరు లభ్యమయ్యే అవకాశాలు తక్కువవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే విధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఇంటింటికీ సర్వే నిర్వహిస్తూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని వారికి జల మండలి నోటీసులు జారీ చేస్తుందని చెప్పారు. స్వీయ నియంత్రణతో ప్రతి ఒక్కరూ జల సంరక్షణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతులపై సాంకే తిక సలహాలు, సూచనల కోసం తమను లేదా జలమండలి ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సంప్రదిం చవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.సురేందర్, మమత, యాదయ్యగౌడ్, గంగోత్రి, శివకృష్ణ, సుభాష్‌చంద్ర, లింగ య్యగౌడ్, దిలీప్ తదితరులు ఉన్నారు.

దసరా శుభాకాంక్షలు

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను మంగళవారం కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.
– చంపాపేట, అక్టోబర్ 15

బోధన్ రైల్లో దొంగతనం

కాచిగూడ,అక్టోబర్ 15: బోధన్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగి లించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. శాలిబండకు చెందిన సయ్యద్ ఇబ్రహీం భార్య పరిశాకనం(35)బోధన్-గుంతకల్ రైల్లో ఈ నెల 13వ తేదీన కాచిగూడ రైల్వేస్టేషన్‌లో దిగారు. 14వ తేదీన ఇంటికి వెళ్లి చూసుకునేసరికి బ్యా గులో ఉన్న 8.5 తులాల బంగారు అభరణాలు కన్పించలేదు. మంగళ వారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని, తదుపరి విచారణ నిమిత్తం శాలిబండ పోలీస్‌స్టేష న్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, అక్టోబర్ 15: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలి యని వ్యక్తి(40)సోమవారం అర్ధరాత్రి ఫలక్‌నుమా-ఉందానగర్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరించి.ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివ రాలకు 99486 95948లో సంప్రదించాలి.

'మానవ అక్రమరవాణా అతిపెద్ద నేరం'

మణికొండ, అక్టోబర్ 15 : మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరమని నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూ ర్ణశ్రీనివాస్ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా, శిశు సంక్షేమశాఖ సంయుక్తంగా మంచి రేవులలో మంగళవారం మానవ అక్రమ రవాణా నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ మాట్లా డుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపం చంలోనే మూడవ అతిపెద్ద నేరమని గుర్తుచేశారు. ప్రధానంగా పేద, మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురి అవున్నారని గుర్తుచేశారు. 28 ఏండ్ల నుంచి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం గొప్పవిషయ మని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డుగ్రహీత డా.సునీత కృష్ణన్ తెలి పారు. ఐసీడీఎస్, పోలీస్, జ్యూడిషియల్, ఎడ్యూ కేషన్ డిపార్టుమెంట్ల సహకారంతో పనిచేస్తున్నా మన్నారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టులలో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమా లను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామ న్నారు. సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించాలో శిక్ష ణలో నేర్చుకుంటారని తెలి పారు. లైంగిక వ్యాపారం, అమ్మాయిల పరిస్థితులు, సైబర్ ట్రాఫికింగ్(ఆన్‌లైన్ మోసాలు) ఎలా జరుగుతున్నాయి అనేది వివరి స్తారన్నారు. కార్యక్రమంలో సీడీపీవో కవిత, సీని యర్ కో-ఆర్డినేటర్ సురేశ్‌కుమార్, సూపర్‌వైజర్లు బి.మాధురి, ఎం.జ్యోతి, నీలవేణి పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న నార్సింగి మున్సిపనల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు యూనిఫాం, షూలు ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు చేయూత

మన్సూరాబాద్, అక్టోబర్ 15: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ వివిధ క్రీడల్లో రాణి స్తున్న విద్యార్థులకు చేయూతనిస్తానని తెలం గాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. అండర్-14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీ లకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన యూనిఫాం, షూస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించడం ఎంతో అభినం దనీయమన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి శిక్షణను ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నరేశ్‌రెడ్డి, కోచ్ శంకర్, మమత, వెంకటేశ్, రవికుమార్, జయప్రద, మాధవి, విమల, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బాసట

ఎంబీబీఎస్ విద్యార్థి యోగితకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి తులసీభవానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్,అక్టోబర్ 15: ఎంబీబీఎస్ ఫీజు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్ వీఎం ములుగు ఎంబీబీఎస్ కళాశాలలో చదు వుతున్న రామంతాపూర్ ఎండోమెంట్ కాల నీకి చెందిన ప్రసన్న కుమార్ రేఖ కుమార్తె యోగితకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బాసటగా నిలిచారు. మంగళవారం తన ట్రస్టు నిధులతో స్వయంగా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి రూ.60 వేల చెక్కును మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాంక్ మీది ఫీజు నాది అనే నినాదంతోముందుకు సాగుతూ ఉడుతా భక్తిగా తాను పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్ రావు,సర్వబాబు యాదవ్,రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి,చాంద్‌పాష,జహంగీర్,మహేం దర్,సాగర్, మల్లికార్జున్,పవన్ తదితరులు పాల్గొన్నారు. నాచారం రాఘవేంద్రనగర్ కు చెందిన మహమ్మద్ ఖాజ కుమారుడు మహ మ్మద్ ఓమర్ ఫరూక్ తెలంగాణ మైనార్టీ రెసి డెన్సియల్ స్కూల్ 12తరగతిలో 956 మార్కులు సాధించాడు.అదే విధంగా నీట్ ఎంట్రెన్స్‌లో స్టేట్ 1583 సాధించా డు. మంగ ళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అతని ఇంటికి వెళ్లి అభినం దించి మెదటి సంవ త్సరం ఫీజు రూ.29 వేల చెక్కును అతనికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓమర్ ఫరూక్‌ను ఆదర్శంగా తీసుకో వాలన్నారు.పేద విద్యార్థులకు తమస హకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, విట్టల్ యాదవ్, రామచందర్,భూపా ల్‌రెడ్డి, కర్ణ, బుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్, యాదగిరి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్: మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేశ్ కూతురు బొజ్జ తులసీభవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంగళవారం బీఎల్ఆర్ చారిట బుల్ ట్రస్ట్ ద్వారా ఫీజుకు అయ్యే ఖర్చు రూ. 29 వేలు చెక్కు ద్వారా కుటుంబ సభ్యులతో తులసికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు వాసుగౌడ్, కుంటి కృష్ణ, అల్లాడి కృష్ణయాదవ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ఉప్పల్, అక్టోబర్ 15 : రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన తోపాటు ఆచరణ తప్పనిసరిగా ఉండాలని ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి అన్నారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవ ర్లకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ప్రమాదాలు జరుగ కుండా ఉండాలంటే డ్రైవర్లు అప్ర మత్తంగా ఉండాలన్నారు.

భగత్‌కోఠి రైల్లో దొంగతనం

కాచిగూడ,అక్టోబర్ 15: భగత్ కోఠి రైల్లో ప్రయాణికురాలి నగదు, ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్ స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్‌కు చెందిన భవేరిదేవి(38)భగత్‌కోఠి రైల్లో కాచి గూడకు వస్తుండగా మార్గమధ్యంలో బ్యాగులో ఉన్న రూ.5 లు, ఖరీదైన ఫోన్‌ను దొంగిలించుకుని పారిపో యారు. మంగళవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని, తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 15: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరి బాధ్యత అని గుండ్లపోచం పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపో చంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్ల కోయ గ్రామంలో మంగళవారం చైర్ పర్సన్ చెత్తబుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ హంసరాణి, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్ వైష్ణవికి అభినందనలు

అబిడ్స్, అక్టోబర్ 15: కామన్ వెల్త్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బంగారు పథకాన్ని సాధించిన మ హేశ్ వైష్ణవికి పుష్ప గుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు. చిత్రంలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయ కుడు అశీష్‌కుమార్ యాదవ్ ఉన్నారు.

పీఏసీఎస్ సిబ్బందిపై ఫిర్యాదు

కందుకూరు, అక్టోబర్ 15: కందుకూరు పీఏసీఎస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్లు సత్తినేని వెంకట్‌రాంరెడ్డి, సాదు పాండు రంగారెడ్డి కోరారు. మంగళవారం జిల్లా జనరల్ డీసీసీబీ రంగారెడ్డి జిల్లా ప్రభాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. తమ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది రైతు లకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నారని.. సిబ్బంది నిర్లక్ష్యంతో రైతులు ప్రతి రోజు పీఏసీ ఎస్ కార్యాలయం చుట్లూ తిరుగుతున్నట్లు చెప్పారు. రుణాల మంజూ రులో సిబ్బంది చేతివాటానికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. విచా రణ జరిపి సిబ్బందిపై తగు చర్యలు కోవాలి డిమాండ్ చేశారు. రైతు లకు తక్షణమే రుణాలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న డైరెక్టర్లు

సారూ..మీరైనా స్పందించండి

- అధ్వాన్న మారిన రహదారులతో తిప్పలు
- వేసిన మూడురోజులకే వెలుగని వీధి దీపాలు

మణికొండ, అక్టోబర్ 15 : కోట్లాది రూపాయల నిధు లున్నా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి శూన్యంగానే దర్శనమిస్తోందని, కమీషన్ల కోసమే రోడ్లను వేశారే తప్ప ప్రజల సంక్షేమానికి కాదన్నట్లుగా స్పష్టమౌ తోందంటూ అధికారుల పనితీరుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెక్నాంపూర్, నెమలీనగర్, పుప్పాలగూడ, వెంకటేశ్వర కాలనీ, బాపూ హిల్స్‌కాలనీ, పంచవటి కాలనీల్లో అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్ల పరిస్థితి, వీధి దీపాలు వెలుగకపోవడంపై పలుమార్లు అధికారులకు తెలిపినా స్పందించకపోవడంతో మంగళ వారం బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, నాయ కులు ధన్‌రాజ్, అందె లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి నేతృ త్వంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రే టివ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్‌ను కలిసి మణికొండ మున్సిపాలిటీలో రహదారులు, వీధి దీపాల దుస్థితిపై వివరించారు. వర్షాల కారణంగా మున్సిపాలిటీ పరి ధిలోని అనేక కాలనీల్లో రహదారుల పరిస్థితి దారుణంగా మారిందని వివ రించారు. చాలాచోట్ల వీధిదీపాలు వెలుగడం లేదంటూ సంబంధిత అధి కారులకు విన్నవించినా స్పందిం చడం లేదని వాపోయారు.

రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు

ప్రజాధనం వృథా చేస్తున్నారు..

ఆదర్శంగా ఉండాల్సిన మున్సిపాలిటీలో నాసిరకం పను లను చేపట్టి ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ డైరెక్టర్ గౌత మ్‌కు వివరించారు. వీధిదీపాల ఏర్పాటు విషయంలోనే పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని బిగించిన మూడు, నాలుగు రోజులకే పాడైపోతున్నాయని వాపోయారు. మున్సిపాలిటీ ఇంజినీరింగ్ విభాగంలో అనేక లోటుపాట్లు చోటు చేసుకుంటున్నా పట్టించుకునే వారే లేకుండా పోయా రని తెలిపినట్లు వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కమి షనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ అందజేసిన ఫిర్యాదులో తెలిపారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధన్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వరదదాటికి ప్రమాదకరంగా మారిన రోడ్డు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 15 : సుల్తా న్‌పల్లి - కేబీ దొడ్డి గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డుతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బం దులు తప్పడం లేదని స్థానికులు పేర్కొంటు న్నారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మం డలం, సుల్తాన్‌పల్లి - కేబీ దొడ్డి మధ్య కిలో మీటర్ మేర సీసీరోడ్డు నిర్మాణం కోసం 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి రూ పాయలు నిధులు కేటాయించి పనులు పూర్తిచేసింది. రెండు గ్రామాల మధ్యలో నుంచి ఎంటేరువాగు ప్రవాహిస్తు ఉంటుంది. వర్షకాలంలో ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చి హిమాయత్ సాగర్ చెరువులోకి చేరుతుంది. దీంతో నీటిప్రవాహం అధికంగా ఉండడంతో గతేడాది భారీ వరదకు సీసీరోడ్డు దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. సీసీరోడ్డు కు కిలోమీటర్ దూరంలో పలుచోట్ల పగుళ్లు రావడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్లు వివరిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రో డ్డు పునర్మిర్మాణం చేయాలని కోరుతున్నారు.

నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు..

సుల్తాన్‌పల్లి - కేబీ దొడ్డి గ్రామాల నుంచి మొయినాబాద్ మండలంతో పాటు చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాలకు త్వరగా చేరుకునేం దుకు ఈ రోడ్డునే ఉపయోగిస్తారు. మొయి నాబాద్ మండలంలోని అమ్డాపూర్, కాశీం బౌలి, ముర్జుజగూడ, బాకారం, నాగిరెడ్డి గూడ, ఎక్కపల్లి, సురంగల్, నజీమ్‌నగర్, కనుకమామిడి గ్రామాల రైతులు పంటలకు శంషాబాద్ మార్కెట్‌కు తీసుకువస్తారు. రెండు మండలాల విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి శంషాబాద్ మండలంలోని పలు పాఠశాలలకు రావడానికి ఈ రోడ్డునే ఉపయోగిస్తారు. దీంతో ప్రతిరోజూ వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలకు నిర్వహి స్తున్నట్లు ఆయా గ్రామస్తులు వివరిస్తున్నారు. రెండు గ్రామాల మధ్య ఉన్న రోడ్డు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నది. సంబంధిత అధికా రులు వెంటనే నిధులు కేటాయించి నూతన రోడ్డు వేయాలని స్థానికులు, ప్రయాణికులు, విద్యార్థులు వేడుకుంటున్నారు.